శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

14 మంది ఉపాధీహామి సిబ్బంది సస్పెండ్

సీతారామపురం మార్చి 15 ప్రభాతవార్త 14 మంది ఉపాధీ సిబ్బందిని సస్పెండ్ చేస్తు డ్వామా పీడి గంగాభవానీ శనివారం ఆదేశాలు జారీ చేశారు. గత పదిరోజుల నుండి సీతారామ పురం మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధీహామి పనులకు గాను 14 వ విడత సామాజిక తనీఖీ జరిగింది.సీతారామపురం ఎన్ఆర్జిఎస్ ఎపిఒ సుహాసిని ఇసి సువార్తయ్యతో సహా ముగ్గురు టి.ఎలు. ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, 6 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఒక సీనియర్ మేట్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు డ్వామా పీడి ఆదేశాలు ఇచ్చారు.సస్పెండ్ అయిన వారు సీతారామపురం లో జరిగిన ఉపాధీహామి పనుల నిర్వహణలో భారీగా అవినీతికి పాలుపడ్డారని ఆరోపణలు విధుల పట్ల నిర్లక్ష్యం గ్రామాలలో ప్రజలకు ఉపాధీహామి పథకంపై అవగాహన కల్పించకపోవడం వంటి ఆరోపణల నేపద్యంలో సస్పెండ్ చేస్తున్నట్లు పిడి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి సస్పెండ్ ఉత్తర్వులు వెలువడే వరకు వారు కొనసాగుతారని పిడి గంగాభవానీ తెలిపారు.

బీద రవిచంద్రని సన్మానించిన అబ్దుల్ అజీజ్

నెల్లూరు, మార్చి15, ప్రభాత వార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మరోసారి శాసనమండలి సభ్యు డిగా ఎన్నికైన బీద రవిచంద్ర నగరంలోని హరినాథపురంలో ఉన్న రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ నెల్లూరుజిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ నివాసానికి శనివారం వెళ్లాడు. అబ్దుల్ అజీజ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించాడు. అనంతరం అబ్దుల్ రవిచంద్రకి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశాడు.

రవిచంద్రకి గజమాలతో స్వాగతం పలికిన టీడీపీ నేతలు

నెల్లూరు, మార్చి15, ప్రభాతవార్త-వైద్యం శాసనమండలి సభ్యుడిగా రెండో సారి ఎన్నికై నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రకి, టీడీపీ రాష్ట్ర జన్ని రమణయ్య ఆధ్వర్యంలో భారీ గజమాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో జిల్లా జనసేన నేతల భారీ ర్యాలీ

నెల్లూరు, మార్చి 15 ప్రభాతవార్త -విద్య జనసేన పార్టీ ఆవిర్భావ దినత్సోవంసందర్భంగా పిఠాపురం లో ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్, జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని చేపట్టారు. పిఠాపు రం లో ప్రారంభమైన ఈ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించిన చిత్రాడవరకు సాగింది. ఈ సందర్భంగా వేములపాటి మాట్లాడుతు ప్రజా శ్రేయస్సుకోసం తన విలాసవంతమైన జీవితాన్ని విడనాడి పార్టీని స్థాపించి అనేక ఓడిదుడుకులను ఎదుర్కొన్న మహోన్నత వ్యక్తి తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ప్రజలకు మంచి చేయ్యాలని , అప్పటి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలకు ఎదురోడ్డి పోరాటాలు సాగించారని గుర్తుచేశారు. సొంత నిదులు నుండికౌలురైతులకు నగుదు అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచారన్నారు. గత 2019 ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓటమి చెందినాప్రజల కోసం బాధను దిగ మింగుకుని పోరాటాలు సాగించారని, 2024 ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి21 స్దానాలను కైవశం చేసుకునినూటికి నూరుశాతం విజయాన్ని సాధించి దేశంలోనే మరే ఇతర పార్టీకి సాద్యం కాని ఘనతను సొంతం చేసుకున్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన 9 నెలల్లోనే ఆయన పాలనపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా ర్యాలీని నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. విజయోత్సవ సభను విజయవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్, ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సుందరరామిరెడ్డి, హరిరెడ్డి, ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి,కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్ ,గుర్రం కిషోర్‌బాబు,ప్రసాద్,వెంకటేశ్వర్లు,డివిజన్ ఇన్‌చార్జ్‌లు,నియోజవకవర్గ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కోనలో వైభవంగా నృపింహుని కళ్యాణోత్సవం

పెంచలకోన(రాపూరు), మార్చి15, ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం,గోపూజ,పూలాంగీ సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి 9.30లకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో కళ్యాణమహోత్సవాన్ని వేదపండితులు వేదమంత్రోచ్ఛారణలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ప్రాకారోత్సవం నిర్వహించి సహస్ర దీపాలంకరణ సేవనిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన వసతి,దర్శనం, బోజన, ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,పులగల నరసింహ వెంకటసుబ్బయ్య,తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా,ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, వెంకట బాలాజీ స్వామి,సాయి స్వామి,నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు.

రంగనాధునికి తిరుమల పట్టు వస్త్రాలు సమర్పించిన వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి

నెల్లూరు, మార్చి 15 ప్రభాతవార్త-విద్య పెన్నా నది తీరంలో వెలిసి ఉన్న శ్రీ తల్పగిరి రంగనాధ స్వామి వారి దేవస్థానము బ్రహ్మోత్సవములు సందర్భముగా శనివారం శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి అధికారులు వచ్చి శ్రీ స్వామి వారి పట్టువస్త్రములు సమర్పించి ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగాలను స్వీకరించారు..అనంతరం నెల్లూరు నగర ఎమ్మెల్యే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తరఫున స్వామివారి పట్టు వస్త్రాలను వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో ఊరేగించి స్వామివారికి సమర్పించారు .ఈ సందర్భంగా ఆదివారం జరుగునున్న రథోత్సవ ఏర్పాట్లను వేమిరెడ్డి పరిశీలించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారుఈ కార్యక్రమములో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసరు జై శ్రీనివాసరావు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి అర్చక స్వాములు ఇతర నాయకులు పాల్గొన్నారు

జిల్లాలో 8757 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 15, ప్రభాతవార్త: జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 8757 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అర్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 1714 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనీ అర్జునరావు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 20.35 కోట్ల రూపాయలకు గానూ 18 కోట్లు వరకు రైతులకు ఇప్పటికే చెల్లించినట్లు డి ఎమ్ తెలిపారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్రా లో పాల్గొన్న సిఇఒ రమాదేవి

బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి నెల మూడో శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా" కార్యక్రమం లో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాల గ్రామ పంచాయితీలో జిల్లా పరిషత్ సిఇఒ ఎం. విద్యా రమా, ఎంపిడిఒ శ్రీహరి, ఇఒపిఆర్‌డి ఎం.నారాయణరెడ్డి ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ సచివాలయ సిబ్బంది గ్రామలోపాల్గొని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రలజకు తెలియజేశారు. అదే విధంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను మర్మి నాడ్‌యాప్‌లో వదలి వున్న వానపాములు ప్రక్రియను పరిశీలించి అక్కడ చుట్టు అరటి పిలకలను నాటారు.ఈకార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం,సాకారం

జిల్లా కలెక్టర్ ఆనంద్
జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు
ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపు
ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు : కమిషనర్ సూర్యతేజ
నెల్లూరు తడికల బజారులో ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన
ప్రజలకు క్లాత్ బ్యాగులు పంపిణీ చేసిన కలెక్టర్, కమిషనర్

నెల్లూరు, కలెక్టరేట్, మార్చి 15, ప్రభాతవార్త ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని తడికల బజార్ సెంటర్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ఒక్కొక్క లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించినట్లు కలెక్టరు చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సులభంగా ఉంటుందని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడుతున్నారని, ఇది ఆరోగ్యానికి, పర్యావరణానికి పెద్దప్రమాదంగా మారుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో సుమారు 10వేల ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు. జిల్లాలో రోడ్ల నిర్మాణంలో కూడా ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ వినియోగించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 25లక్షలమంది ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుందన్నారు. అన్నివార్డుల్లో 50 నుంచి 100 మంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రతినెల మూడో శనివారమే కాకుండా ప్రతిరోజూ కూడా పరిశుభ్రత పాటిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని క్రమక్రమంగా నిషేధిస్తే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నూరుశాతం విజయవంతం అవుతుందన్నారు. ఈదిశగా ప్రజలందరూ ముందడుగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్లాస్టిక్ వాడకం..క్యాన్సర్‌కు కారణం : కమిషనర్ సూర్యతేజ ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా అత్యంత హానికరమని, ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్‌కు కారణమని మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు భూమిలో కరగవని, వీటిని కాల్చితే ఆ గాలి పీలిస్తే క్యాన్సర్ ప్రబలుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నయంగా బయోడిగ్రేడ్ కవర్లు, జూట్‌బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. వేడివేడి ద్రవాలను పాలిథిన్ కవర్లలో తీసుకెళ్లడం వలన ప్లాస్టిక్ అణువులు శరీరంలోకి ప్రవేశిస్తాయని, ఇది అత్యంత ప్రమాదకర క్యాన్సర్‌కు కారణంగా కమిషనర్ చెప్పారు. భూమిలో ప్లాస్టిక్ పదార్థాలు కరగకుండా అలాగే వుండి మొక్కలకు కూడా ప్రమాదకరమని, మొక్కల్లో ప్లాస్టిక్ పదార్థాలు కలిసి మనం తినే కూరగాయలు కూడా హానికరంగా మారతాయ న్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేం దుకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించి ప్లాస్టిక్‌రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలందరికీ క్లాత్ బ్యాగులను కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. స్టోన్‌హౌస్ పేట ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు, దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను కలెక్టర్, కమిషనర్ వివరించారు. ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులపై దోర్నాల హరిబాబు, శంకర్ స్కిట్ ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కామాక్షి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి కళ్యాణ వేదిక వద్దకు చేరుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రిటీష్ పాలన కన్నా చంద్రబాబు పాలన అధ్వాన్నం

అధికారుల తీరుపై కాకాణి ఆగ్రహం

- జామాయిల్ దొంగలకు అండగా పోలీసు వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థ అంటూ విమర్శలు : మాజీ మంత్రి కాకాణి

వరికుంటపాడు, మార్చి 15, ప్రభాతవార్త రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న పాలన బ్రిటీషు పాలన కంటే అధ్వాన్నంగా ఉందంటూ దొరకిని కాడికి దోచుకుంటు న్నారంటూ మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని కనియంపాడు, భాస్కరాపురం రెవెన్యూ గ్రామాల్లో ఉన్న సీఐ డీ పరిధిలోభూముల్లో జామాయిల్ తోటలను ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీధర్‌లతో కలిసి కాకాణి పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను ప్రశ్నలతో ముంచెత్తారు. సీఐడీకి అటాచ్ చేసిన భూములు మ్యుటేషన్ ఎందుకు మారలేదనిజామాయిల్ కొట్టిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కలెక్టర్‌తో మాట్లాడి ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం జామాయిల్ కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని రికవరి చేయాలని తహశీల్దార్‌ను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2014-19 చంద్రబాబు పాలనలోనే అగ్రిగోల్డ్ కుంభకోణం భయటపడిందని, ఆనాడు మొక్కుబడిన చంద్రబాబు సీఐడీకి అప్పగించారని, అయితే నేడు వారి కార్యకర్తలే కోర్టు పరిధిలో కోట్ల సంపదను దోచుకుంటున్నారంటూ విమర్శలు చేశారు. సుమారు 18 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న జామాయిల్ కొట్టడం, మూడు కోట్ల రూపాయలు విలువ చేసే సంపదను దోచుకుంటున్నా అటు రెవెన్యూవ వ్యవస్థ గాని, పోలీసు వ్యవస్థ గాని చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు టీడీపీకి వంతన పాడుతూ వారు చేసిన తప్పులను పట్టించుకోవడం లేదని ఆంధ్రరాష్ట్రంలో ఇంత అదమ స్థానంలో ఎన్నడూ పాలన సాగలేదని విమర్శించారు. కలెక్టర్ ఎస్పీలు ఉత్సహ విగ్రహాలుగా మారిపోయారని విమర్శించారు. అధికారులకు, పోలీసు శాఖకు మరలా మరలా చెప్తున్నాం అధికారం ఏ పార్టీకి శాశ్వితం కాదని, పోలీసు శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని, అది మరచి పచ్చ చొక్కాలకు, పచ్చ గ్యాంగ్‌కు అండగా నిలిస్తే ఊరుకోబోమని, మా ప్రభుత్వం వచ్చిన తరువాత అంతకు అంత చెల్లిస్తామని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ వారిని ఇబ్బంది పెట్టినా, తప్పుడు కేసులు పెట్టినా ఊరుకునేది లేదంటూ అధికారులను తిరిగి తమ ప్రభుత్వ హాయాంలో జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పట్టపగలే మొక్కలను నరికి తీసుకెళ్లి అమ్ముకుంటుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.టీడీపీ ఆగడాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 250 ఎకరాల అగ్రిగోల్డ్ భూములు ఉంటూ 60 ఎకరాల జామాయిల్ చెట్లను నరికి వేసి తరలిస్తున్న తహశీల్దార్ ఎందుకు పట్టించుకోలేదో అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి కాని ఎప్పుడు ఈ దౌర్జన్యాలు, ప్రజల ఆస్తులు దొంగిలించడం వంటివి జరగలేదని, అయితే వీటన్నింటిపై చంద్రబాబునాయుడు స్పందించకపోవడం దారుణం అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలెవ్వరికి అందవని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు కు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఎమ్మెల్సీ మేరుగ మురళీ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంపద సృష్టిస్తారని చెప్పుంటే రాష్ట్రానికి ఏదో చేస్తారని అనుకున్నాము కాని ఇలా ప్రజల సంపదను కార్యాకర్తలకు దోచిపెడతారని అనుకోలేదని అన్నారు. రాష్ట్రంలో బెల్టుషాపుల ద్వారా సమాజాన్ని నాశనం చేశారని, ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోకపోతే ప్రజలే చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల అండదండలతో అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తే వారు బలికావాల్సి వస్తుందని హితవు పలికారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో కనివిని ఎరుగని అవినీతిజరుగుతుందని, అగ్రిగోల్డు భూముల్లో కోట్ల సంపదను దోచుకోవడమే కాక అడిగిన వారిపై దాడులు చేయడం ఏమిటంటూ ప్రశ్నించారు. వైకాపా మండల పార్టీ కన్వీనర్ మదలపు తిరుపతినాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ ఆలీఅహ్మద్, మండల నేతలు మాగంటి శ్రీనివాసులు, బొడ్డు వెంకటేశ్వర్లురెడ్డి, దాసరి యర్రా ఓబయ్య, ముల్లంగి శ్రీనివాసులు, మల్లిఖార్జున, పెద్ద మౌలాలి, చెంచురెడ్డి, సిసింద్రి, జక్కం శ్రీనివాసులురెడ్డి, నాగరాజు,ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 15, ప్రభాతవార్త ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకుని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం కస్తూర్బా కళాక్షేత్రంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్లాస్టిక్ అనర్థాలపై వక్తలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని, ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ నిషేధానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు వారి పరిధిలోని అన్ని గృహాలను సందర్శించి ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం మన శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వంటగదిలోని పాత్రలు కూడా మట్టి, స్టీల్ పాత్రలని వినియోగించాలన్నారు. క్రమక్రమంగా ప్లాస్టిక్ అరికట్టేందుకు అందరూ తమ వంతు ప్రయత్నం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. నగర మేయర్ స్రవంతి మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది మన జీవితంలో ఒక భాగమైంది అన్నారు. దీంతో పీల్చే గాలి, తినే తిండి కలుషితమై క్యాన్సర్, గుండె వ్యాధులు పలు రకాల ఆరోగ్య సమస్యలు రోజు రోజుకి ఎక్కువ అవుతున్నాయని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా పాతకాలం పద్ధతులను మళ్లీ అలవాటు చేసుకోవాలని సూచించారు. బజారుకు వెళ్లేటప్పుడు క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు తీసుకెళ్లాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ బదులు ఇత్తడి రాగి, స్టీలు పాత్రలు వాడాలని సూచించారు. మన ఇంటి నుంచే ప్లాస్టిక్ వాడకం నిషేధం ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ప్రతిరోజు 330 టన్నుల చెత్త సేకరిస్తున్నామని, ఇందులో ఎక్కువగా ప్లాస్టిక్ ఉ

షిర్డీ సంస్థాన్ కు అమరా బచ్చుచారిటబుల్ ట్రస్ట్ వారి భారీ విరాళం

బిట్రగుంట మార్చి 15 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలు లోని స్వర్గీయ అమరా చారిటబుల్ ట్రస్ట్ తరుపున సంస్థానం తరుపున నిర్వహించే ప్రసాదశాలకు 12 లక్షలు భారీ విరాళమును అందించినట్లు ట్రస్ట్ మేనేజంగ్ ట్రస్ట్రీ బచ్చు కృష్ణమోహన్, సంధ్య దంపతులు తెలిపారు. షిర్డీ సంస్థాన్ వారి శ్రీ సాయినాథ్ హాస్పిటల్ కి గతంలో 2024సంవత్సరంలో లో రూ. 1.5 కోట్లతో అత్యంతాధునికమైన క్యాజువాల్టీ / ఐసియు యూనిట్ అమరా బచ్చు చారిటబుల్ ట్రస్టు తరుపున విరాళం అందించడం తెలిసిందే.. షిరిడీలోని శ్రీ సాయిబాబా ప్రాసాదాలయం రూఫ్ కు అర్జెంటుగా రిపైర్స్ చేయవలసి వచ్చింది. టెండర్లు ద్వారా రిపైర్స్ చేసేదానికి, ఏప్రిల్ 6న వచ్చే శ్రీరామనవమి ఉత్సవానికి రెడీ అయేందుకు, ఎక్కువ కాలవ్యవధి లేకపోవడంతో, షిర్డీ సంస్థాన దినివీ శ్రీ గోరక్షా గడీల్కర్ అభ్యర్థన మేరకు, అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ వారు రూ. 12 లక్షల డొనేట్ చేసారు.ఈ సందర్భంగా అమర చారిటబుల్ ట్రస్ట్రీ కృష్ణకుమార్, సంధ్య దంపతులను వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

బంగారునగలు ఉన్నపర్సును ఆర్టీసి అధికారులకు అప్పచెప్పిన యువకుడు

కావలి, మార్చి15 ప్రభాతవార్త : ఆర్టీసి బస్సులో దొరికిన బంగారునగలు ఉన్నపర్సును కావలి ఆర్టీసి డిఎం రాపూరు శ్రీనివాసులుకు అప్పచెప్పి ప్రశంశలు అందుకున్న యువకుడు. శనివారం కావలి ఆర్టీసి డిపోలో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడారు. తిరుపతి నుండి విజయవాడకు వెళుతున్న ఆటోనగర్ డిపోకు చెందిన బస్సులో నెల్లూరువరకు ప్రయాణించిన ఓ మహిళ తన పర్సును సీట్‌లోపెట్టి మరిచి వెళ్లిపోయిందన్నారు. అది గమనించిన కావలి వడ్డిపాలెంకు చెందిన రాముఆర్ట్స్ నిర్వాహకుడు యనమల తారక్ బంగారునగలు ఉన్న పర్సును బస్సుడ్రైవర్ డి.రవికి అప్పచెప్పారన్నారు. ఆర్టీసి బస్సు కావలికి చేరిన పిదప ఇద్దరూ కలిసి ఆ నగల పర్సును తనకు అందచేయడం జరిగిందన్నారు. డిపో మేనేజర్ సమక్షంలో పర్సును తెరిచిచూడగా అందులో విలువైన రెండు బంగారు దండలు, ఒక ఉంగరం, 6వేల రూపాయలు నగదు ఉన్నాయన్నారు. పర్సులోని ఆధారాలను బట్టి ప్రయాణికురాలును గుర్తించి ఆమెతో సెల్‌ఫోన్‌లో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ నగల పర్సును కావలి 2వ పట్టణ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తిరుపతిస్వామిద్వారా చేర్చడం జరిగిందన్నారు. నిజాయితీతో ఎంతో విలువైన బంగారునగలు ఉన్న పర్సును తమకు అప్పగించి ప్రయాణికురాలికి అందచేసేందుకు సహకరించిన ఎనమల తారక్, బస్సుడ్రైవర్ డి.రవిలను డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు.

టైమ్ సెన్స్ ప్రధానం ఏబీసీడబ్ల్యూ ఎం. శ్రీదేవి

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితానికి పటిష్టమైన పునాది వంటిదని ,ఈ సమయంలోనే ప్రతి విద్యార్థి వేరే వాటిపై దృష్టి సారించకుండా కేవలం పరీక్షల పైనే దృష్టి పెట్టాలని ఏబీసీడబ్ల్యూ ఎం. శ్రీదేవి అన్నారు. కోవూరులోని బీసీ బాలికల వసతి గృహంలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాచ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి టైమ్ సెన్స్‌ను గుర్తు పెట్టుకోవా లన్నారు. ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో పూర్తిగా ఆకళింపు చేసుకుని రాయాలన్నారు. ముందు గా ఒకటికి రెండు సార్లు ప్రశ్నాపత్రాన్ని చదివి మనకు ఏ ప్రశ్నలు పూర్తిగా వస్తాయో అటువంటి వాటిపైనే దృష్టి పెట్టాలన్నారు. జవాబు పత్రాల మీద ఎటువంటి కొట్టివేతలు, దిద్దుడులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా జవాబు రాసే సమయంలో నిర్దిష్టమైన జవాబును తెలుసుకుని రాయాలని విద్యార్థులకు సూచిం చారు. గత మూడు సంవత్సరాలుగా ఈ ట్రస్టు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ట్రస్టు నిర్వాహకులు పెద్ది మారుతీ నాగార్జున, సత్యవతిలను ప్రత్యేకంగా అభినంది స్తున్నామన్నారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన ఈ సదుపా యాలను పూర్తిస్థా యిలో సద్వినియోగం చేసుకుని నూరుశాతం ఫలితాలు సాధించాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా బీసీ వార్డెన్ లక్ష్మి తన సొంత నిధులతో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్, స్కేలు, పెన్, పెన్సిల్ కూడా ఈ సందర్భంగా అందజేశారు. ఉపాధ్యాయులు గీతారాణి పరీక్షలకు సంబంధించిన విలువైన సూచ నలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులకు వాచ్‌లు, పరీక్షా మెటీరియల్ పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న మానవహారం

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కోవూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి బజారు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి బదులుగా గుడ్డ సంచులు వాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వంట గదుల్లో వాడే ఆహార పాత్రలు ప్లాస్టిక్ వాడకుండా స్టీల్ లేక, రాగితో తయారు చేసిన వాటిని వాడాలని సూచించారు. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఈ ప్లాస్టిక్ వాడకం వలన అనేక రకాల రోగాలు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వేడి వేడి ద్రవాలను ప్లాస్టిక్ కవర్లలో తీసుకెళ్లడం వలన ఆ ప్లాస్టిక్‌లో ఉన్న అణువులు శరీరంలోకి ప్రవేశించి భయంకరమైన వ్యాధులకు కారణమవుతాయన్నారు. ఈ సందర్భంగా బజార్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకుండా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ వార్డు సభ్యులు అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మధుసూదన్‌రావు, జమీర్ అహ్మద్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

వేడుకగా అయ్యప్పస్వామి జయంతి భక్తి శద్ధల నడుమ మెట్ల పూజ

బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీ నగర్ లో సత్యాన్వేషణ ధ్యాన యోగ ఆద్మాత్మిక క్షేత్రంలో అయ్యప్ప స్వామి జయంతి పురస్కరించుకొని మెట్ల పూజను అత్యంత వేడుకగా నిర్వహించారు. ఆద్మాత్మిక గురువు గుబ్బా లక్ష్మీనారాయణ, పెంచల య్యస్వామి కార్యక్రమ నిర్వహికులు గా వ్యవహరించారు. మెట్ల పూజ పురస్కరించుకొని అయ్యప్పస్వామి భక్తి గీతాలు ఆలపించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో వ్యాపారవేత్త పైడారవి, నారాయణస్వామి ,కానిస్టేబుల్ సుబ్రమణ్యం ,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సన్మానించిన సర్పంచ్ సృజన్ రాయుడు దంపతులు

వింజమూరు, మార్చి 15, ప్రభాతవార్త : ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన్ సంజీవ రాయుడు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. పంచాయతీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. వింజమూరు మేజర్ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.

14 సామాజి తనీఖీలో 30 లక్షల రికవరీ

సీతారామపురం మార్చి 15 ప్రభాతవార్త : గత పదిరోజులుగా మండలంలోని 14 పంచాయితీలలో 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి ఆర్ధిక సంవత్సరంలో జరిగిన ఉపాధీ పనులపై 14 వ సామాజిక తనీఖీ బృందం పొందుపరిచిన నివేదికను శనివారం స్థానిక ఉపాధీహామి కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సామాజిక తనీఖీ బృందం వివరాలను ప్రోసిడింగ్ అధికారులకు వివరించారు. మండలంలో మొత్తం 8 కోట్లా 34 లక్షల రూపాయాల ఉపాధీ హామి పనులు జరగగా దానిపై నిర్వహించిన ప్రజా వేదికలో సుమారు 30 లక్షల రూపాయాలను అధికారులు రికవరీ చూపించారు.అధికంగా బసినేని పల్లి పంచాయితీలో 11 లక్షల 30 వేల రూపాయాలను,అత్యల్పంగా దేవమ్మ చెరువు పంచాయితీలో 751 రూపాయాలను రికవరీ విధించారు.ఉపాధీహామి పనుల నిర్వహణలో భారగా అవినీతికి పాలుపడినట్లు ఆరోఫణలు వచ్చిన 14 మంది ఉపాధీహామి సిబ్బందిపై సస్పెండ్ వేటు వేస్తున్నట్లు డ్వామా పిడి గంగాభవానీ తెలిపారు.ప్రతి కూలీకి పనులను 100 రోజుల కల్పించాలని ,లక్ష్యాన్ని అదేవిధంగా కూలీల సంఖ్య పెంచడంలో ఉపాధీ సిబ్బంది పూర్తిగా విఫలమైరని అన్నారు.ఈకార్యక్రమంలో విజిలెన్స్ అధికారి విజయలక్ష్మీ,ఎప్ఆర్‌పి నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవం నిర్వహణలో విఫలం అయినందుకు ఈఓ పైన చర్యలు తీసుకోవాలి

బిట్రగుంట మార్చి 15 ప్రభాతవార్త : శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి అరవ రాధాకృష్ణ అత్యుత్సాహం నిర్లక్ష్య వైఖరి కారణంగా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు విమర్శించారు. మండల కేంద్రమైన బోగోలు లో శనివారం విలేకరులతో మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి రథోత్సవంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ అటువంటి ఏమీ చేయకుండా రథోత్సవం ప్రారంభించిన కార్యనిర్వహణ అధికారి ఫలితంగా కదలకుండా ఆగిపోయిన రథం వ్యక్తిగత నిర్ణయాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బ తినటం ఇది తొలిసారి కాదన్నారు. గతంలో రథం చెక్కలు వేసే కూలీలను అనాదిగా వస్తున్న వారిని కాకుండా వేరే వారిని ఏర్పాటు చేయటం వలన రథం ఒరిగిపోవడం తెలిసిన విషయమన్నారు. ఇప్పుడు మరలా గత నాలుగు సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల్లో అనుభవం ఉన్నప్పటికీ ఎటువంటి ట్రైలర్ వేయకుండా రథం నడిపిన కారణంగా శ్రీవారి రథోత్సవం ఆగిపోవడం జరిగినది అంతేకాకుండా దాతల సహకారంతో నిర్మించినటువంటి దేవస్థాన కార్యాలయము, మరియు అన్నదాన సత్రం ప్రారంభోత్సవ శిలాఫలకాలను అత్యుత్సాహంతో తయారు చేయించి స్థానిక ప్రజా ప్రతినిధుల పేర్లు ఏమి లేకుండా ఎప్పుడూ లేనివిధంగా ప్రసన్నడి సన్నిధిలో వివాదాలకు తెరలేపటం జరిగినదని, వీరి సోదరుడు అరవ రాంబాబును ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొండమీద పెత్తనం చెలాయిస్తూ అక్కడ ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటూ వ్యాపారం చేయడం జరుగుతుంది, దీనిలో భాగంగా ప్రసన్నుడు సన్నిధిలో పెళ్లి చేసుకోవాలనుకున్న పేద భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. అక్కడ పెళ్లి చేసుకోవాలని ముందుకు వస్తే అక్కడ కట్టే మండపం వద్ద నుంచి ప్రతి విషయం వ్యాపారం చేస్తున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా దేవస్థానంలో విషయంలో అదృశ్య శక్తిగా ఏర్పడి కార్యనిర్వహణ అధికారి మరియు ఆయన సోదరుడు కేవలం ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు . కావున దేవాదాయ శాఖ వారు వెంటనే స్పందించి ఇటువంటి కార్యనిర్వహణ అధికారిపై తగు చర్యలు తీసుకుని ప్రసన్న వెంకటేశ్వర స్వామి భక్తులకు న్యాయం చేయవలసిందిగా మండల వైసిపి తరుపున డిమాండ్ చేశారు.

ఆర్‌టిసి లగ్జరి బస్సును ఢీకొట్టిన మినీలారీ లారీ డ్రైవర్, కోడ్రైవర్‌కు తీవ్రగాయాలు

కావలి, మార్చి15 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం రుద్రకోట ఫ్లైఓవర్ బ్రిడ్జివద్ద శనివారం తెల్లవారుజామున ఆర్‌టిసి సూపర్‌లగ్జరి బస్సును, జామకాయల మినీలారీ ఢీకొన్న సంఘటనలో లారీ డ్రైవర్, కోడ్రైవర్లకు తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడనుంచి కడపకు వెళ్లే ఆర్‌టిసి సూపర్ లగ్జరి బస్సును కృష్ణాజిల్లా నుండి తమిళనాడుకు వెళుతున్న జామకాయలలోడు మినీలారీ రుద్రకోట ఫ్లైఓవర్ బ్రిడ్జిదగ్గర వెనుకనుంచి ఢీకొనడంతో లారీడ్రైవర్ శేఖర్, కోడ్రైవర్ మురుగేష్‌లకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యంకోస నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉదయగిరి మండలంను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిదుదాం

ఉదయగిరి, మార్చి 15, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గం ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుదామని ఉదయగిరి పంచాయతీ కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్‌లో భాగంగా బస్టాండ్ సెంటర్ నందు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరుపుతారని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడకూడదన్నారు. ప్లాస్టిక్ నిషేధించడం ద్వారానేఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం హైస్కూల్ నందు మొక్కలు నాటి స్కూల్ గ్రౌండ్ నందు పరిశుభ్రంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పాజీ ఈవో కరిముల్లా, ఉపాధి ఏపీఎం ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది, వెలుగు ఏపీవో సీసీలు సిబ్బంది సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేసేది రాడికల్‌పార్టీ

కావలి రూరల్ , మార్చి15 ప్రభాతవార్త : భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అమలుచేసేది రాడికల్‌పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) మాత్రమేనని రాడికల్‌పార్టీ ఆఫ్ ఇండియా కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్మకూరు రామకోటయ్య తెలియచేశారు. ఆత్మకూరు రామకోటయ్య ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణంలో భారీ కార్లర్యాలి నిర్వహించి ట్రంకురోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కావలి వెంగళరావునగర్‌లోని రోటరీక్లబ్ కార్యాలయంనందు మాన్యశ్రీ కాన్షీరామ్ 91వ జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు రామకోటయ్య మాట్లాడారు. నామీద నమ్మకంతో నన్ను కావలి నియోజకవర్గ రాడికల్‌పార్టీ ఇన్‌చార్జిగా నియమించిన జాతీయఅధ్యక్షులు జ్వాల, రాష్ట్ర అధ్యక్షులు ఎం.జయకుమార్‌లకు కృతజ్ఞతలు తెలియ చేశారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాడికల్‌పార్టీని కావలి నియోజకవర్గంలో అభివృద్ధిచేస్తూ ప్రజల కు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలియచేశారు. రానున్న సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీతర ఫున అభ్యర్థులను నిలబెట్టి వారి విజయానికి కృషిచేస్తానని తెలియచేశారు. రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో తాను కావలి నియోజకవర్గంనుంచి పోటీచేస్తానని ప్రజలు అండగా ఉండాలని తెలియచేశారు. ఇప్పటివరకు ప్రజలు వారికి నచ్చినపార్టీలకు ఓట్లువేశారని రానున్న రోజుల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయా లను కాన్షీరా మ్ ఆలోచనా విధానాలను ముందుకు తీసుకువెళుతున్న రాడికల్‌పార్టీకి ఓటువేసి గెలిపిం చాలని కోరారు. ఓటుహక్కును కల్పించింది డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌అని ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉన్న రాడికల్ పార్టీకి ఓటువేయాలని తెలియచేశారు. కాన్షీరామ్‌ను భారతప్రభుత్వం ఇప్పటివరకు గుర్తించ లేదని ఇప్పటికై నా గుర్తించి ఆయన జయంతిరోజును శెలవుదినంగా ప్రకటించి భారతరత్న పురస్కారాన్నిచ్చి గౌరవిం చాలని తెలియచేశారు. కాన్షీరామ్ ఆలోచనా విధానాలను ముందుకు తీసుకువెళ్లాలని కావలి నియోజ కవర్గ ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు వై.ఉజ్వల్,నక్కాగిరి, నాయకులు పాలేటి పుల్లయ్య బోధి, కావలి మండల అధ్యక్షులు జి.సురేష్, బోగోలు మండల అధ్యక్షులు బి.రవిచంద్ర, దగదర్తి మండల అధ్యక్షులు కె.బాబు, అల్లూరు మండల అధ్యక్షులు పి.మస్తాన్,ఆనెమడుగు పంచాయితి ఇన్‌చార్జి ఎ.నాగార్జు న, తుమ్మలపెంట నాయకులు కాకి మల్లికార్జున, రాడికల్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీపుల్స్‌పార్కులో స్వచ్ఛఆంధ్రా,స్వర్ణఆంధ్రా కార్యక్రమం

నెల్లూరు,మార్చి15 ప్రభాతవార్త–విద్య : శనివారం నగరంలోని స్థానిక హరనాథపురంలోని పీపుల్స్‌పార్కులో అధ్యక్షులు చినిగా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రా, స్వర్ణ ఆంధ్రా కార్యక్రరమంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నివారణ, తిరిగి నియోగించే వస్తువుల ప్రోత్సహం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చినిగా శ్రీనివాసులురెడ్డి, రామలింగేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ మహేష్, పలువురు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతు ప్లాసిక్ వాడకాన్ని ప్రజలు స్వచ్ఛందంగా విరమించుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలను వివరించారు.తిరిగి వినియోగించుకునే సంచులను అందరూ అలవాటు చేసుకోవాలన్నారు. ప్రుస్తతం ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం కలుషితం అవుతుందని, రానున్న రోజుల్లో ఇది పెనుప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. దీనిని నివారించేందుకు అందరూ కృషిచేయ్యాలన్నారు. అనంతరం అందరూ కలిసి ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్‌పార్కు వాకర్స్ సభ్యులు, తెలుగుదేశం నాయకులు మురళీ, చైతన్య, నారాయణరెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే కఠని చర్యలు

దగదర్తి, మార్చి 15, ప్రభాతవార్త : దగదర్తి మండల ప్రాంత మైన ధర్మవరం గ్రామంలో ఉన్న రైస్ మిల్లులో రైతుల నుంచి 40 కేజీల బస్తాకు తరుగు పేరున ఒక్కో బస్తాకు మూడు కేజీలు లేదా నాలుగు కేజీలు చొప్పున రైతుల నుంచి తరుగు పేరుతో దోపిడి చేస్తున్నారని సమాచారం అందడంతో తహశీల్దార్ పి.కృష్ణ సిబ్బంది సుబ్రహ్మణ్యేశ్వర రైస్ మిల్ వెంకటేశ్వర రైస్ మిల్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెండు రైస్ మిల్లు రైతులు తీసుకున్న ధాన్యాన్ని నాలుగు లారీలో ధాన్యాన్ని దించకుండా ఉండడం గమణించి వెంటనే ధాన్యాన్ని అన్‌లోడ్ చేయించడం జరిగిందని తెలిపారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తహశీల్దార్ కృష్ణ చెప్పారు.

ఆలయ పరిసరాలలో ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు



పెంచలకోన(రాపూరు),మార్చి15ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని స్వామి వారి ఆలయ పరిసర ప్రాంతాలలో దుకాణ దారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే వారిపై చర్యలు తీసుకుం టామని ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపా రు.స్వర్ణా ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా ఆయన ఆలయ సిబ్బంది,అర్చక స్వాములతో కలసి ఆలయ ప్రాంగాణాన్ని శుభ్రపరిచారు. ఇందులో బాగంగా ఆలయం పరిసరాలలో వున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తోలగించారు.ప్లాసిక్ రహిత కోనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.అనంతరం స్వర్ణా ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు గుండ్లూరు రామయ్య స్వామి, సిబ్బంది నరసిం హా తదితరులున్నారు.

రథోత్సవం నిలిచి పోవడంతో పల్లకిలో ఊరేగిన దేవదేవర్లు

బిట్రగుంట మార్చి 15ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మో త్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవంలో సాంకేతిక కారణాలవలన నిలిచిపోయి సాధారణ పల్లకి మీద (కొండబిట్రగుంట,పాతబిట్రగుంట) 10.02కి బయలుదేరి 11కి తిరిగి కొండ మీదకి చేరింది. దీంతో ఆలయ అధికా రులపైన ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు దేవదేవుడు తిరిగి కొండమీదకు చేరడంతో.. భక్తుల హృదయాలు కొంత చల్లబడ్డాయి. దీంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు. అనంతరం అశ్వవాహనాసేవ యధావిధిగా సాగింది.

ఏకాంతసేవ తో ముగిసిన బ్రహ్మోత్సవాలు

బిట్రగుంట మార్చి 15 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం పుష్పయాగం, ఏకాంతసేవ తో వైభవంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా జబర్దస్తీ టీమ్ తో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌పై అవగాహన

అనంతసాగరం,మార్చి15,ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం స్వచ్ఛ-స వ్చ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. కొత్తపల్లి అనంతసాగరం జడ్పీ ఉన్నతపాఠశాలల్లో నిర్వ హించిన కార్యక్రమంలో ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిస్తామని తెలిపే ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా పరిసరాల్లో అపరిశుభ్రత వాతా వరణా నికి కారణం అవుతాయని జంతువులకు , మానవులకు అనేక రకాల క్యాన్సర్లకు కారణమవ ుతున్నాయ ున్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామపంచాయతీల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడానికి అవగాహనకల్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసిర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

ఆత్మకూరు,మార్చి15,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్‌బస్టాండ్ వరకు అధికారులు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించిన ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి, ప్లాస్టిక్ వద్దు పేపర్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావని, మున్సిపల్ కౌన్సిలర్లు , పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, బ్రేక్ ఇన్స్‌పెక్టర్ రాములు, ఎక్సైజ్ శాఖ సిఐ రమణమ్మ, అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ కార్యాలయ సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

రాపూరులో స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్రా ర్యాలీ

బోగోలు లో గ్రామసభ

బిట్రగుంట మార్చి 15 ప్రభాతవార్త : బోగోలు గ్రామపంచాయతీ నందు శనివారం గ్రామ సర్పంచ్ పంది పాటి అనిత అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర గ్రామసభ నిర్వహించబడినది. ఈ గ్రామసభలో ముఖ్య అతిథిగా బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సుబ్రహ్మణ్యం పాల్గొని "ఆంధ్రప్రదేశ్ చెత్త రహిత రాష్ట్రంగా చేయటానికి ప్రభుత్వం సంకల్పించిందని, దానిలో భాగంగా ప్రతి 3వ శనివారం పరిశుభ్రతమీద గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఇంటింటి నుండి చెత్త సేకరణకు బోగోలు గ్రామపంచాయతీ నుండి తగు చర్యలు చేపట్టుటకు ముందుకు సాగుతున్నారని, ప్రజలంతా చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయవద్దని సూచించారు". ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ జహీర్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్వాడీ, వెలుగు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

భాషాసంయుక్త రాష్ట్రాలకోసం ప్రాణత్యాగం చేసిన శ్రీ పొట్టిశ్రీరాములు

కావలిరూరల్, మార్చి15 ప్రభాతవార్త : భాషాసంయుక్త రాష్ట్రాలకోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు అని రత్నమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్.బాష తెలియచేశారు. కావలి ఆంధ్రకేసరి అప్పర్ప్రైమరి పాఠశాలనందు రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలలో విజేతలైన విద్యార్థులకు వ్యాసరచన పోటీలలో 7వ తరగతి చదువుతున్న సాయిరమ్యశ్రీ మొదటి బహుమతి, ఎలక్యూషన్లో 7వ తరగతి చదువుతున్న జెరూషజాయ్ మొదటి బహుమతి, డ్రాయింగ్ పోటీలలో 8వ తరగతి చదువుతున్న భవాని శంకర్కు మొదటి బహుమతి, ఫ్యాన్సిడ్రస్లో 7వ తరగతి చదువుతున్న శ్రీశరణ్కు మొదటి బహుమతి, ఇంగ్లీషు గ్రామర్, తెలుగుగ్రామర్, హిందీగ్రామర్, ఇంగ్లీషు ఈజీబుక్స్, జామెంట్రీబాక్స్లు, ప్రోత్సాక బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్.బాష మాట్లాడారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగుభాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణనిరాహారదీక్ష చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ప్రసాదరావు, అధ్యాపకులు ఎన్.అనిల్కుమార్, డి.మౌనిక, ఎన్.సాయికుమారి, పి.మురాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులు అందరూ ఆధార్ కార్డు తీసుకోవాలి

– తోటపల్లిగూడూరు ఎంపీడీఓ

తోటపల్లిగూడూరు, మార్చి 15, ప్రభాతవార్త : తోటపల్లిగూడూరు మండలంలో గిరిజనులందరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకోవాలని తోటపల్లిగూడూరు ఎంపీడీఓ కే.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోడూరు పంచాయతీలో గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్ను ఎంపీడీఓ కే.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటప ల్లిగూడూరు మండలంలో ప్రతి గిరిజన కుటుంబంలో పిల్లల నుంచి వృద్ధుల వరకు ఆధార్ కార్డు పొంది ఉండాలని ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం గిరిజన కుటుంబాలకు అందుతుందని ఆయన తెలిపారు. ఆదార్ కార్డు విషయంలో గిరిజనులు నిర్లక్ష్యం వహిస్తే ఆ కుటుంబం పూర్తిగా ప్రభుత్వ పథకాలకు గొడవాల్సిందేనని అది గుర్తించి ప్రతి పంచాయతీలో రాజకీయ నాయకులు అలాగే పంచాయతీ సెక్రటరీ గ్రామంలో ఉన్న చదువుకున్న విద్యార్థులు అందరూ కూడా గిరిజన కుటుంబాల వారికి చెప్పి వారిని ఆధార్ సెంటర్ లకు పంపించాల్సిన బాధ్యత తీసుకోవాలని నాయకులకు పంచాయతీ అధికారులకు ఆయన సూచించారు. అలాగే గిరిజన కుటుంబాల వారు ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందకుండా నిస్సహాయులుగా ఉన్నారు, వారిని కూడా గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతపంచాయతీ సెక్రటరీపై ఉందని ఎంపీడీఓ సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవడంలో గిరిజనులు విఫలమవుతున్నారని వారిని సక్రమ మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తోటపల్లి గూడూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చదువుకున్న విద్యార్థులు పంచాయతీ అధికారులు పార్టీల లీడర్లు అందరూ వారికి సూచించాలని ఆయన కోరారు. అలాగే ఆధార్ సెంటర్లకు వచ్చే గిరిజనులకు పిల్లలకు పెద్దలకు అందరికి మంచినీటి వసతి వాళ్ళ కనీస అవసరాలకు ఆ పంచాయతీ అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మణరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, డిజిటల్ అసిస్టెంట్ హరీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరబోయిన గంగాధర్ ఆయనతో పాటు కోడూరు పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : సాలుచింతల సెంటర్ నుంచి కోవూరు బజార్ సెంటర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి. శేషయ్య పేర్కొన్నారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా సమస్యలకై చేపడుతున్న ప్రజా యాత్ర శనివారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరుకు కూతవేటు దూరంలో ఉన్న కోవూరు పట్టణం వివిధ గ్రామ పంచాయతీల ప్రజలకు రాకపోకలకు ఈ రహదారి ఇబ్బందిగా ఉందన్నారు. దీనికి తోడు నియోజకవర్గానికి మండల కేంద్రంగా ఉన్న కోవూరులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, వారు ఆఫీసులకు వెళ్లాలంటే నిత్యం ట్రాఫిక్ జామ్తో ఇబ్బంది పనడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సాలుచింతల సెంటర్ నుంచి కోవూరు బజార్ సెంటర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అప్రోజ్, సురేష్, అహ్మద్, వెంకటరమణయ్య, సుబ్బారావు, చాన్బాషా, యస్థాని ఉన్నారు.

వెంగారెడ్డిపాళెంలో స్వచ్ఛంధ్ర-స్వచ్ఛదివాస్ ర్యాలీ

సంగం మార్చి 16 ప్రభాతవార్త : సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్రెడ్డి అద్యక్షతన గ్రామ సభ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ గ్రామ సభలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేదం మరియు పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాలు తగ్గించాలంటు నినాదాలు చేస్తు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టి ఉదయ్కుమార్, అంగన్వాడీ టీచర్ సుగుణమ్మ, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు డస్ట్బిన్నులు డిస్టిబ్యూషన్ చేశారు.

వైసిపి సోషల్మీడియా వింగ్ సంయుక్త కార్యదర్శి పొనుగోటి

కావలి, మార్చి15 ప్రభాతవార్త : వైసిపి రాష్ట్ర సోషల్మీడియా వింగ్ సంయుక్త కార్యదర్శిగా పొనుగోటి కృష్ణారెడ్డిని నియమిస్తూ తాడేపల్లి ఆ పార్టీ కేంద్రకార్యాలయం ప్రకటనలు విడుదల చేసింది. వైసిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి సిఫారసుమేరకు ఆయనను సోషల్మీడియా వింగ్ సంయుక్తకార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ మోటార్లు దొంగిలించేందుకు యత్నం

సైదాపురం, మార్చి 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని పొక్కందల గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు రైతు అయిన శ్రీనివాస్ చౌదరికి సంబంధించిన తోటలో వ్యవసాయ మోటార్లను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి పైపులను రపంతో కోసివేసి వైర్లను కట్ చేసి దొంగతనం చేసేందుకు ప్రయత్నించారని ఆయన అన్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందిస్తామని అన్నారు. మండలంలో ఎవరైనా అనుమానితులు తిరుగుతుంటే రైతులు, ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలియజేశారు.

పరిశుభ్రతపై చిన్నారులకు అవగాహన కల్పించాలి

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించేలా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రం-2లో చిన్నారులకు హ్యాండ్ వాష్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు పదవ తేది లోగా ఎత్తులు, బరువులు తూచి యాప్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పనిసరిగా ప్రతి కేంద్రంలో అమలు చేసేలా అంగన్వాడీ కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. హాజరు శాతాన్ని పెంచాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

కాకాని నోరు అదుపులో పెట్టుకో

– సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకుల హెచ్చరిక

తోటపల్లి గూడూరు , మార్చి 15, ప్రభాతవార్త : వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి నోరు అదుపులోకి పెట్టుకుని మాట్లాడాలని తోటపల్లి గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు హెచ్చరించారు. శనివారం సర్వేపలిలన శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్రెడ్డి నోటికి హద్దు అదుపు లేకుండా పోయిందని నాయకులు విమర్శించారు. మా నాయకులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిని విమర్శించే అర్హత కాకాణి గోవర్ధన్రెడ్డికి లేదని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో నువ్వు చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని భూ మాఫియా ఇసుక మాఫియా, కంకర మాఫియా గ్రాములు మాఫియా ఇలాంటి మాఫియా అన్నింటికి డాన్గా వ్యవహరించిన నువ్వా మా ఎమ్మెల్యే సోమిరెడ్డి గురించి మాట్లాడేది, జిల్లాలో వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని నీవు చేసిన అరాచకాలని ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. గుర్తు పెట్టుకో కాకాణి అంటూ సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ బీసీ నాయకులు విమర్శించారు. పార్టీని అడ్డం పెట్టుకుని ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న టైంలో నీవు కోట్ల రూపాయలు సంపాదించిన విషయం నెల్లూరు జిల్లా ప్రజలకు అందరికి తెలుసని ఆ విషయం నువ్వు మర్చిపోయిన జిల్లా ప్రజలు మర్చిపోరని వారు గుర్తు చేశారు. గోవర్ధన్రెడ్డి ఇకనైనా మీ పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యలపై మాట్లాడితే బాగుంటుందని బీసీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి నీ లాగా పార్టీని పదువులు అడ్డం పెట్టుకొని కోట్లు గడించలేదని ఆయన ఆస్తులు అమ్ముకుని ప్రజలకు సేవ చేశారే తప్ప నీలాగా ఆస్తులు కూడా పెట్టుకోలేదని వారు అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిని ఏ విషయంలోనూ విమర్శించే అర్హత కాకాణికి లేదని వారు తెలియజేశారు. రాజకీయ విమర్శలు చేసి కూటమి ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాల్సింది పోయి సోమిరెడ్డిపై వ్యక్తిగత దూషణలకు దిగడం నీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వారు తెలిపారు. ఇకనైనా నీవు సోమిరెడ్డిపై ఎలాంటి వ్యక్తిగత దోషములు చేసిన రాజకీయ విమర్శలు కాకుండా ఆయన పర్సనల్ విషయాలు మాట్లాడిన బీసీ నాయకులుగా మేము సహించబోమని టీడీపీ బీసీ నాయకులు హెచ్చరించారు. సంపాదనే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చిన నువ్వు సోమిరెడ్డిని విమర్శించడం చూస్తుంటే చాలా విడ్డూరంగా ఉందని వాళ్లు హేళన చేశారు. రాజీకయ నాయకులు ఎలా ఉండాలి ఎలా పాలన సాగించాలి అన్నదానిపై దిశ నిర్దేశించే పార్టీ తెలుగుదేశం పార్టీ అలాంటి పార్టీ సీనియర్ నాయకులైన సోమిరెడ్డిపై మరో సారి నీవు మాట్లాడితే ఎంత దూరమైన వెళ్లేందుకు బీసీ నాయకులుగా మేము సిద్ధంగా ఉన్నామని కాకాణి గోవర్ధన్రెడ్డిని హెచ్చరించారు. సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి తన జీవితంలో మచ్చలేని నాయకుడిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మన్ననలు పొంది అలాగే జిల్లాలో పేద ప్రజలను ఆదుకోవడంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు సోమిరెడ్డి అని గుర్తు చేశారు. నీలాగా పేద ప్రజల భూముల్లో మట్టి గ్రావులు పాల్గొని కోట్లు గడించింది నువ్వు కాదా కాకాణి అని విమర్శించారు. అవి చాలవు అన్నట్లు అక్రమంగా ఇసుక మైనింగ్లో కోట్ల రూపాయలు గడించి అవినీతి సొమ్ముతో ప్యాలెస్లు నిర్మించుకుంది నువ్వు కాదా కాకాణి అని విమర్శించారు. నీవు మా నాయకుడు సోమిరెడ్డిని విమర్శించేది ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇచ్చి రాజకీయ విమర్శలు చేస్తే బాగుంటుందని కాకాణి గోవర్ధన్రెడ్డికి తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం టీడీపీ నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల బీసీ నాయకులు వీరబోయిన గంగాధర్, మరికొంత మంది బీసీ నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛంధ్ర-స్వర్ణంధ్ర

బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త : మూడవ శనివారం పురస్కరించుకొని నారాయణపురంలో డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో " స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా స్వచ్ఛఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. వేరు చేయండి- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పునర్వినియోగ పదార్థాలను ప్రోత్సహించండి అనెల తీమ్ అని ఆయన తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నయంగా పేపర్ గుడ్డ,జనపనారతో తయారు చేసిన సంచులను వాడాలని అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛత కోసం నినాదాలు చేస్తు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన, సీపర్ నాగమణి, రాజమ్మ, మిండ శీనయ్య, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హంజా హుస్సేని

నెల్లూరు రూరల్, మార్చి 15, ప్రభాతవార్త : నెల్లూరు నగర ఇంచార్జి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి సిఫారసు మేరకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నెల్లూరు నగర నియోజకవర్గ మైనారి టీ నాయకులు హంజా హుస్సేనిని పార్టీ ప్రకటించడం జరిగింది. నాపై బాధ్యతతో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని.. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మొహన్ రెడ్డికి, కాకాణి గోవర్ధన్ రెడ్డికి, చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో మైనార్టీ హక్కులను పరిరక్షించేందుకు.. మైనారిటీల పక్షాన నిలబడి..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాట స్ఫూర్తి తో పని చేస్తానని.. హంజా హుస్సేని తెలిపారు. కూటమి ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన హామీలను.. అమలు చేసే విధంగా.. రాష్ట్రస్థాయిలో మైనారిటీలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. రాబోయే రోజుల్లో మైనారిటీలందరిని ఏకం చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే ఈ రాష్ట్రంలో ముస్లింలకు, సంక్షేమం, సమ న్యాయం జరుగుతుందన్న భరోసా, నమ్మకాన్ని.. యావత్ ముస్లిం సమాజానికి కల్పిస్తామని తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

చేవూరు అజయ్ కుమార్ తండ్రి పట్నాలిరామి రెడ్డి (లేట్) ప్రస్తుత నివాసము ఫ్లాట్ 67, బాపూజీ నగర్, కావలి. నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంట్ నెంబరు 9160/2002 రిజిస్టర్ కాబడిన నెల్లూరు మునిసిపల్ లిమిట్స్లో గల పదారుపల్లి గ్రామంలోని ఖాళీ స్థలము ఒరిజినల్ డాక్యుమెంట్ తేది 12-3-2025న కావలి ట్రంకు రోడ్డు నుండి వెంగళరావు నగర్కు వెలుతున్న ఆటోలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 7702188822

డాక్యుమెంట్ పోయినది

చేవూరు ఉష భర్త అజయ్ కుమార్ ప్రస్తుత నివాసము ఫ్లాట్ 67, బాపూజీ నగర్, కావలి. నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంట్ నెంబరు 9161/2002 రిజిస్టర్ కాబడిన నెల్లూరు మునిసిపల్ లిమిట్స్లో గల పదారుపల్లి గ్రామంలోని ఖాళీ స్థలము ఒరిజినల్ డాక్యుమెంట్ తేది 12-3-2025న కావలి ట్రంకు రోడ్డు నుండి వెంగళరావు నగర్కు వెలుతున్న ఆటోలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 7702188822

ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవు
కావలిలో మున్సిపల్ అవగాహన ర్యాలి

కావలి, మార్చి15 ప్రభాతవార్త : ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్కుమార్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహిం చారు. ప్లాస్టిక్ భూతం వేషధారణతో ఈ ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ మానవాళికి ముప్పు కలిగిస్తుందన్నారు. ప్లాస్టిక్ సంచులు రోడ్లమీద విసిరేయడంతో పశువులుతిని వ్యాధులబారిన పడతా యన్నారు. కావలి మున్సిపాలిటి పరిధిలో ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే తదితర షాపులపై కఠినచర్యలు చేపడతామన్నారు. చెత్తాచెదారాలు రోడ్లమీద వేయవద్దన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రప్రదేశ్కు ప్రజలకు సహకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు అందరూ పాటుపడాలన్నారు. కావలి మున్సిపాలిటి నుంచి ట్రంకు రోడ్డులో ఈ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ప్లాస్టిక్ భూతం వేషధారణ ప్రజలను ఎంతగానో ఆకర్షిం చింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ సాయిరాం, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టిసెల్ రాష్ట్ర కార్యదర్శిగా షేక్ షాహుల్ హమీద్

కావలి, మార్చి15 ప్రభాతవార్త : వైసిపి రాష్ట్ర మైనార్టిసెల్ కార్యదర్శిగా కావలికి చెందిన షేక్ షాహుల్ హమీద్ను నియమిస్తూ తాడేపల్లి కేంద్రకార్యాలయం నుంచి జాబితా విడుదల చేశారు. కావలి మున్సిపల్ మాజీ కౌన్సిలర్గా ఆయన పనిచేశారు. వైసిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డికి ఆయన అత్యంత ఆప్తుడు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డి సూచనలమేరకు షేక్ షాహుల్ హమీద్కు ఈ పదవిని కట్టబెట్టారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డికి షాహుల్ కృతజ్ఞతలు తెలిపారు.

మక్తాపురంలో సచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్

సంగం మార్చి 15 ప్రభాతవార్త : సంగం మండలం మక్తాపురం గ్రామంలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం గ్రామ సర్పంచ్ పూనేటి అనూషా ,గ్రామ కార్యదర్శి అరుణ నేతృత్వం లో నిర్వహిం చారు. గ్రామంలో ర్యాలీ చేశారు. అనంతరం గ్రామసభను నిర్వ హించారు. ప్రజలకు పూర్తి స్థాయిలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్పైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ని వాడరాదని, గుడ్డ సంచులు వాడాలని ఆమె సూచించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల పర్యావరణానికి పెను ముప్పు అని చెప్పారు. ప్రజలు మక్తాపురం గ్రామాన్ని ప్లాస్టిక్ వినియోగ రహిత గ్రామంగా తయారు చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కచ్చెరిమిట్ట బాలాజి గరుడోత్సవం

కావలి, మార్చి15 ప్రభాతవార్త : కావలి పట్టణ కచ్చెరిమిట్ట బాలాజి గుడి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిబ్రహ్మో త్స వాలలో భాగంగా జరిగిన గరుడసేవ ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది. తిరివీధి వీరబ్రహ్మయ్య, తిరివీధి వెంకటేశ్వర్లు, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరి వీధి ప్రసాదీలు ఈ ఉత్సవానికి ఉభయదాతలుగా వ్యవహరించారు. వారి ఆధ్వర్యంలో ఈ ఉత్సవం వైభవంగా సాగింది. మంగళవాయిద్యాలు, కోలాటాలు,డిజెలు, తప్పెట్లతో స్వామి వారికి గరుడ ఉత్సవం కన్నులవిందుగా సాగింది. చిన్నపిల్లలు, మహి ళలు దీపాలు పట్టుకుని స్వామివారి ఊరేగింపులో ఆకర్షణగా నిలి చారు. తిరివీధి మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సహాయసహకారాలతో స్వామివారి గరుడఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారన్నారు. ఆలయంలో ఉదయంనుంచి హోమము, మోహిని ఉత్సవం, రాత్రి గరుడసేవఉత్సవంలు జరిగాయి. మహిళలకు తిరివీధిమెమెంటోలు అందచేశారు. స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు భారీగాతరలివచ్చారు. అన్నప్రసాదం కార్యక్రమం జరిగింది.

పంటపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ముత్తుకూరు, మార్చి 15, ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం ప్లాస్టిక్ వ్యర్థాలను పంటపాలెం గ్రామంలో తొలగించారు. అనంతరం ఎంపీ యూపీ స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకుందా.. అంటు వ్యాధులకు దూరంగా ఉందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఎం చలపతి, స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణమోహన్, స్కూల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

నగరంలో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి

నెల్లూరు క్రైమ్, మార్చి 15, ప్రభాతవార్త : నగరంలోని నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి చెందారు. వారిలో ఒకరు ప్రమాదవశాత్తు మృతి చెందగా మరొక అనారోగ

స్టాండింగ్ ఎడ్యుకేటర్ అండ్ స్కాలర్ అవార్డును అందుకున్న ఆచార్య శ్రీనివాసరావు

కావలిరూరల్, మార్చి15 ప్రభాతవార్త కోయంబత్తూర్, తమిళనాడు నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ కంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ మీద జరిగిన కార్యక్రమంలో ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు ఔట్‌స్టాండింగ్ ఎడ్యుకేటర్ అండ్ స్కాలర్ అనే అవార్డును అందుకోవడం జరిగింది. వీరు గతంలో కావలి పి.జి సెంటర్ స్పెషల్ ఆఫీసర్‌గా, ప్రిన్సిపాల్‌గా, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్‌గా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ మెంబర్‌గా విక్రమసింహపురి యూనివర్సిటీలో పనిచేయడం జరిగింది. ప్రస్తుతం కామర్స్ విభాగానికి హెడ్‌గా, కామర్స్ విభాగానికి, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగానికి, బిఓఎస్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఈయన 14 పుస్తకాలను కూడా ప్రచురించడం జరిగింది. వీరిని 39 పరిశోధనా పత్రములు, వివిధ జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లోకూడా ముద్రించడంకూడా జరిగింది.

గ్రామ సభను బహిష్కరించిన టీడీపీ నేతలు

బిట్రగుంట మార్చి 15 ప్రభాతవార్త బోగోలు మండలం కోవూరుపల్లి లో శనివారం జరిగిన స్వచ ఆంధ్ర స్వచ దివస్ గ్రామ సభను అధికారపార్టీ నేతలు బహిష్కరణ చేసారు. దీంతో సభ వెల వెల పోయింది. పంచాయతీ కార్యదర్శి తమకు సమాచారం, సహకారం అందించకపోవడం, పక్ష పాత ధోరణితో వ్యవహరించడంతో ఈనిర్ణయం తీసుకొన్నామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలి

సైదాపురం, మార్చి15, ప్రభాతవార్త ఆంధ్రప్ర దేశ్‌లో కూటమి ప్రభుత్వం త్వరగా భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి భూమి నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య తెలిపారు. ఊటుకూరు గ్రామంలో మైనింగ్ లీజు రద్దైన భూ ముల్లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వ ర్యంలో దళితులు, పేదలు, భూ ఆక్రమణ చేసి శని వారం ఎర్రజెండా నాటారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా పేదలకు ఒక ఎకరా కూడా భూమిపంచకుండా ప్రభుత్వ భూములను పరిశ్రమల పేరుతో వేల ఎకరాలు కార్పొరేట్ శక్తులకు అప్పగించడం దారుణమని తెలిపారు. తక్షణమే భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి భూమి లేని నిరుపేదలకు భూమిని పంచాలని ఆయన డిమాండ్ చేశారు. పందిటి వెంకటయ్య, కే.రమేష్, మమత పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన ర్యాలీ

సైదాపురం, మార్చి 15, ప్రభాతవార్త సైదాపురంలోని బస్టాండ్ ప్రాంతంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర పై వెలుగు సిబ్బందితో శనివారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగాదుకాణ దారులకు ప్లాస్టిక్ అమ్మకం, వినియోగం నిషేధమని సూచించా రు. కాటన్, జూట్ వంటి సాంప్రదాయక సంచులను వాడాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను నిర్మూలించాలనే లక్ష్యంతో అన్ని గ్రామ సచి వాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి ఇంద్రాని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీద రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన గిరిధర్‌రెడ్డి

నెల్లూరు, మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం రెండో సారి ఎమ్మెల్సీగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి బీద రవిచంద్రని, శనివారం నగరంలోని మాగుంట లేఅవు ట్‌లో ఉన్న లేదా రవిచంద్ర నివాసంలో మర్యాదపూర్వకంగా బీద రవిచంద్రని కలిసి గిరిధర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రవిచంద్రని శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి గిరిధర్‌రెడ్డి సన్మానించాడు.

అలివి వలలు నిషేదం : జెడి నాగేశ్వరరావ్

అనంతసాగరం,మార్చి15,ప్రభాతవార్త: సోమశిల జలాశయంలో అలివి వలలు నిషేధమని నెల్లూరుజిల్లా ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావ్ పేర్కొన్నారు. శనివారం సోమశిల జలాశయాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో కలిసి జలాశయం ఎగువ ప్రాంతాల్లో పరిశీలించారు. అలివి వలలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. ఫిషరీస్ అసిస్టెంట్ గోపిచందన, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

"పురమిత్ర " యాప్ తో ఆన్లైన్ సేవలు సులభతరం

నెల్లూరు కార్పొరేషన్,మార్చి 15 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ రూపొందించిన పురమిత్ర యాప్ ద్వారా ఆన్లైన్ సేవలు సులభతరం అవుతాయని నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు.పురమిత్ర మొబైల్ యాప్ ను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యాప్ పనితీరును వివరించారు. కమీషనర్ , డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ .పి. సంపత్ కుమార్ పురమిత్ర ఫోన్ యాప్ ద్వారా ఆస్తి పన్ను చెల్లింపు, తాగునీటి కుళాయి పన్ను, ట్రేడ్ లైసెన్స్, శివరేజ్ టాక్స్, ప్రాపర్టీ మ్యూటేషన్ ఫీజు, లీజ్ అండ్ అగ్రిమెంట్స్ ఫీజ్, అడ్వర్టైజ్మెంట్ టాక్స్ లను సులభంగా చెల్లించవచ్చని తెలి పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యాప్ పనితీరును ఇతర సందేహాలను వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3 వేలకే కంప్యూటర్‌ను తయారుచేసిన చెన్నారెడ్డి

నెల్లూరు,మారి ్చ15 ప్రభాతవార్త-విద్య కేవలం మూడువేల రూపాయల ఖర్చుతో కంప్యూ ట ర్‌ను తయారుచేసి తన ప్రతిభను చాటు కు నారు చెన్నారెడ్డి మెహన్‌రెడ్డి. 10వ తరగతి చదువుతున్న చెన్నారెడ్డి తాను తక్కువ ఖర్చు తో రూపొందించిన కంప్యూటర్‌ను శనివారం స్థానిక కలివెల పాలెంలోని ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు ప్రదర్శించారు. దీనిని చూసిన అక్కడి విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల ఇంత తక్కువ ఖర్చుతో కంప్యూటర్‌ను తయారు చేయటం పట్ల ఆశ్చ ర్యానికి లోన్నవడంతోపాటూ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ రూపకర్త చెన్నారెడ్డి మోహన్‌రెడ్డి మాట్లాడుతు తన తండ్రి మనుక్రాంత్ చెన్నారెడ్డి ప్రోత్సాహంతో ఈ ప్రక్రియను పూర్తిచేయటం జరిగిందన్నారు. తాను పుట్టిన సొంత గ్రామానికి మంచి చేయ్యాలనే ఉద్దేశ్యంతో ముందుగా కలివెలపాలెంలో పాఠశాలలోదీనిని ప్రదర్శించటం జరిగందన్నారు. పాఠశాలల విద్యార్థులు, ఉద్యోగులు, ఇలా అందరికి ఈ అతితక్కువ ఖర్చు కలిగిన కంప్యూటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కంప్యూటర్‌తో ఈజీ లెర్నింగ్, ఇంటర్‌నెట్‌బ్రౌసింగ్, ప్రోగ్రామింగ్,య్యూట్యూబ్, లెక్కల గణణ, వర్డ్ గా వాడుకోవటంతోపాటూ ఇంట్లో టివి మానిటర్‌గా కూడా వినియోగించుకోవచ్చన్నారు. ఇంతటి తక్కువ ధరలో కంప్యూటర్‌ని తయారు చేసేందుకు తనకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మూడువేలకే కం ప్యూటర్‌ను విరివిగా తయారు చేసిఅందరికి అందుబాటులోకి తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు . విద్యారి ఆలోచనల పట్ల పలురువు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కండలేరులో 50.358 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),మార్చి15ప్రభాతవార్త : కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి50.607 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 605 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 130 క్యూసెక్కుల చోప్పున మొత్తం 845 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి వారి అశ్వవాహనోత్సవం

బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా అశ్వవాహనసేవ వైభవంగా జరిగింది.శ్రీవేణుగోపాలస్వామి వారు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమి చ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా బానబడి కృష్ణకిషోర్, బానుబడి రాజ్‌కిషోర్, బానుబడి అనిల్‌కిషోర్ వ్యవహరించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు మేళ్ళచెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు .కార్యక్రమాలను ఆలయదర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మెప్మా పీడీ

నెల్లూరు సిటీ, మార్చి 15, ప్రభాతవార్త మెప్మాలో స్వచ్ఛ ఆంధ్ర మెప్మా ప్రాజెక్ట్ డైరెక్ట్ ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయం పరిశుభ్రంగా ఉండలని శనివారం కార్యాలయంలో క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టినది. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్ట్ ఏ రాధమ్మ గారు పాల్గొని ప్రతి సమాఖ్య లో ఏజండా పెట్టి పారిశుధ్యం పై చర్చించాలని సూచించారు కార్యాలయం లోన్ ప్లాస్టిక్ వ్యర్థలను సేకరించి మునిసిపల్ వాహనానికి అందించారు ఈ కార్యక్రమం లో ఐబీ అంకయ్య ఏ ఓ సుధాకర్, ఎల్ హెచ్ సుధాకర్ యస్ యస్ కాంతయ్య, బియల్ హర్షిత సీనియర్ అస్టెంట్ చంద్రశేఖర్, సీఎంమ్ కవిత మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వేలపై అలసత్వం వద్దు

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల్లో ఇటీవల ప్రభుత్వం పలు సర్వేలకు ఆదేశాలు ఇచ్చిందని, వాటిని చేయడంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు అలసత్వం తగదని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సర్వే ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల మూడవ శనివారం గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా మార్చి నెలాఖరులోగా ఇంటి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లపై ప్రతి పంచాయతీ కార్యదర్శి తగు చొరవ తీసు కోవాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన విధులు, బాధ్యతలను ప్రతి కార్యదర్శి సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

ఈవోపీఆర్డీ , కోవూరు ఈవోలపై తక్షణమే విచారణ జరిపించాలి : వైసీపీ నేతల డిమాండ్

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : కోవూరు మండలానికి సంబంధించి ఈవోపీఆర్డీ, కోవూరు పంచాయతీ కార్యదర్శి చేస్తున్న అక్రమాలపై తక్షణమే జిల్లా అధికారులు విచారణ జరిపించాలని వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు నిరంజన్‌బాబురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అనూప్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో శనివారం కోవూరు పంచాయతీకి సంబంధించిన వార్డు సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఓపీఆర్డీ, కోవూరు కార్యదర్శి కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఫోర్జరీ సంతకాలతో ఆకాశ రామన్న ఉత్తరాలతో మండలంలోని అన్ని పంచాయతీల ఈవోలపై ఉత్తరాలు రాస్తున్నారన్నారు. వెంటనే ఈవోపీఆర్డీ తననే విచారణ అధికారిగా నియమించారని, ప్రతి పంచాయతీకి వస్తూ భారీగా బలవంతపు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ , డీపీవోల కార్యాలయాల్లో మా మనుషులు ఉన్నారని, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని వీరిరువురు బహిరంగంగా సవాళ్లు చేస్తున్నారన్నారు. ఇటువంటి అక్రమార్కులను జిల్లా కలెక్టర్, డీపీవో సస్పెండ్ చేసి వారిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సమావేశాల అజెండాలో పనులకు సంబంధించి అమౌంట్ వేయకుండా కోవూరు ఈవో సమావేశాలు నిర్వహిస్తున్నారని, వీటిని వైసీపీ వార్డు సభ్యులు బాయకాడ్ చేశారన్నారు. కేవలం అక్రమార్జనే ధ్యేయంగా వీరిరువురు ముందుకు సాగుతున్నారని. గతంలో ఈ సంస్కృతి లేదని, ప్రస్తుతం మండలంలో ఇటువంటి సంస్కృతికి వీరిరువురు తెర లేపారన్నారు. కోవూరు ఎమ్మెల్యే కూడా వీరు చేస్తున్న విషయాలను పరిశీలించి వీరిని మండలం నుంచి సస్పెండ్ చేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తలపల వేణు, వార్డు సభ్యులు శ్రీనివాసులు, సుప్రజ రేణుకమ్మ, కళ్యాణి, నాగలక్ష్మి, సుశీల, వజ్రమ్మ, తదితరులు ఉన్నారు.

క్రీడలు దేహదారుడ్యాన్ని పెంపొందిస్తాయి

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో శనివారం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను టీడీపీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీధర్ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన చురుకైన క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలుగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఈ పోటీల వలన గ్రామాల్లో ఐకమత్యం బలపడి గ్రామాలు అభివృద్ధి వైపు పయనిస్తాయన్నారు. ఇటువంటి పోటీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న గంగవరం జై భీమ్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి. జాన్సన్ మాట్లాడుతూ జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను గ్రామస్తులు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు శ్రీధర్‌నాయుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

– ఉత్సాహంగా సాగిన పోటీలు శనివారం గ్రామంలో ప్రారంభమైన జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 20016 రూపాయలను రామకృష్ణ ప్రసాద్ నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీధర్‌నాయుడు , రెండవ బహుమతి 15016 రూపాయలను గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి తన భర్త తిరుపతి రెడ్డి జ్ఞాపకార్థం అందజేశారు. మూడవ బహుమతి 12016 రూపాయలను మురారి మనోజ్‌కుమార్ సేవా సమితి అందజేస్తున్నారన్నారు. నాల్గవ బహుమతి 10016 రూపాయలను నెల్లూరు జయకృష్ణ తన తల్లి సుబ్బలక్ష్మమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. ఐదవ బహుమతి 8016 రూపాయలను చింతల వినోద్ జ్ఞాపకార్థం వారి తండ్రి చింతల బాబు అందజేశారు. ఆరవ బహుమతి 7016 రూపాయలను బి. సుబ్రహ్మణ్యం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : ప్లాస్టిక్ వ్యర్థాల వలన వాతావరణం కలుషితం అవడమే కాకుండా కాలువలు పారుదల లేకుండా నిలచి పోతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజలు చొరవ తీసుకోవాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శనివారం కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత ప్రజలకు ప్లాస్టిక్ వ్యార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం మానవుని ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు. అనంతరం గ్రామంలో చెత్తా చెదారాలను ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, వార్డు సభ్యులు , గ్రామస్తులు ఉన్నారు.

నగర పంచాయతీ ఏర్పాటుకై ఎమ్మెల్యేకి తీర్మానం అందజేత

వింజమూరు, మార్చి15, ప్రభాతవార్త వింజ మూరు మేజర్ పంచాయతీ ని నగర పంచా య తీగా ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీలో చేసిన తీర్మాణ ప్రతిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి అందజేశారు. స్థానికపంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు సర్పంచ్ ఎన్.సృజన మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, మాజీ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయ కులు గువ్వల కృష్ణారెడ్డి, వనిపెంట వెంకట వెంకట సుబ్బారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, తదితరులు నగర పంచాయతీ అవసరాన్ని తెలియజేస్తూ తీర్మాణ ప్రతిని అందజేశారు. వింజమూరు పంచాయతీ నగర పంచాయతీగా త్వరగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు వినతి

వింజమూరు, మార్చి 15, ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గం అతి పెద్ద మండలమైన వింజమూరులో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలు, మోల్ స్కూల్స్,కస్తూర్బా గాంధీ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శనివారం ఇన్విటేషన్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ లెక్కమనేని రాజేష్ నాయుడు వింజమూరులో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ మండలంలో 12 పంచాయతీలు కలిగి సుమారు 3500 జనాభాతో మూడు ప్రైవేటు డిగ్రీ కాలేజీలు, మూడు జూనియర్ కాలేజీ, 13 హైస్కూల్స్ ఉన్నా యన్నారు. మండలంలో ఎక్కువ మంది చదువుకొని ఉన్నతచదువులకు వేరొక ప్రాంతం చదువుకోలేక ప్రైవే టు పాఠశాల, కళాశాలలకు వెళ్లే స్థోమత లేక చదువులను మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతు న్నాయన్నారు. ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలను మంజూరు చేయిస్తే మరింతగానో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యేకివివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 8మండలాల్లో విద్యపరంగా చేపట్టాల్సిన అన్నిరకాల పనులకుశ్రీకారం చుడతామన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

వింజమూరుమార్చి 15, ప్రభాతవార్త పరిస రా లను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పర్యావ రణాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురే ష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు పట్ట ణంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మె ల్యే ముందుగా బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు విజయకే తనం ఎగరవేయాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి ప్లకార్డులు చేతబూని పంచాయతీ బస్టాండ్ వవరకు ర్యాలీ నిర్వహించారు. పలు చోట్ల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలతో ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులు, ఉద్యోగులు నినాదాలు చేస్తూ పట్ట ణం మారుమోగేలా నినాదాలు చేశారు. అనంతరం పంచాయతీ బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దే అందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి మూడు శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజల్లోకి ప్రతి ఒక్కరూ తీసుకొని వెళ్లాలన్నారు. అందరూ భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ వాడకం నిషేధించవచ్చన్నారు. పంచాయతీ పరిధిలో రోడ్లు శుభ్రంగా ఉంచడం డ్రైనేజీలు కూడికలు తీయడం, వ్యర్థాలను సరైన నిర్వహణ చేయబడడం స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత జీవన శైలి అవలంభించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల కలిగే ముప్పును ప్రజలు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బాధ్యతారహితంగా వ్యర్థాలను వేయడం వలన కాలువలు మూసుకొని పోయి దుర్వాసన వస్తుందని దాంతో దోమల ఉత్పత్తి కేంద్రంగా మారుతుందన్నారు. దాం తో వివిధ రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాస నాయుడు, పాములపాటి మాల్యాద్రి నాయుడు, కోడూరు నాగిరెడ్డి, పెంచల్ రెడ్డి, సర్పంచ్ నల్గొండ సృజన, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంఈఓ మధు సూదన్‌రెడ్డి, సీడీపీఓ పద్మజ, ఈవోపీఆర్డీ గోపి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య, ఉపా ధ్యాయులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు టీడిపి నేతల అభినందనలు

రాపూరు,మార్చి15ప్రభాతవార్త రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయ కుడు బీద రవిచంద్రను శనివారం రాపూరు మండలానికి చెందిన రాష్ట్ర ఎస్‌సీ సెల్ నాయకుడు పచ్చిగళ్ల రత్నం కలసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భం గా ఎమ్మెల్సీ ఎంపికైన సందర్భంగా బీదా రవిచంద్రకు ఆయన శాలువా కప్పి, పూల బోకే అందజేసి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు రాపూ రు మద్యం దుకాణ యజమానులు మెంటా వెంకటరత్నం,వంశీ రెడ్